# వాస్తవం

శుక్రవారం 23.10.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## విద్యుత్ కొరత రాకుండా పటిష్ట చర్యలు

రోజువారీ విద్యుత్ ఉత్పత్తిని 140 మిలియన్ యూనిట్లకు పెంచాలి

కోల్ ఇండియా నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా..

విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు



09

### ఎవరికీ లేని లాభాలు..

# వేమూరికే ఎలా?

## మీడియా రంగంలో రాధాకృష్ణ మాయాజాలం

వివరాలు ...2లో..

- సామాన్య జర్నలిస్టుకు వందల కోట్ల మీడియా సామ్రాజ్యమా?
- రాధాకృష్ణది ఏ జర్నలిజం?
- నిష్పక్షపాతమా? విద్వేషమా?
- నష్టాల మీడియాలో వేమూరి లాభాల పంట








మీడియా రంగంలో ఒక సంచలనంగా 2002లో విజయదశమి పర్వదినాన పునఃప్రారంభమైన ఆంధ్రజ్యోతి దినపత్రిక, పదిహేడేళ్ల క్రితం పురుడుపోసుకున్న ఏబీఎన్-ఆంధ్రజ్యోతి న్యూస్ చానల్ కలిసి కొత్త భవనంలోకి అడుగుపెట్టాయి. ఆంధ్రజ్యోతి రజతోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ బుధవారం నుంచి ఒకేచోట కలిసి పని చేయడం ప్రారంభించాయి. అత్యాధునిక సదుపాయాలు, అధునాతన స్టూడియోలతో రూపు దిద్దుకున్న నూతన కార్యాలయంలో తమ ప్రయాణాన్ని ఆరంభించాయి. తమ ప్రస్థానంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాయి. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ ప్రధాన రహదారి(రోడ్ నంబర్ 82)లో నవ నిర్మాణ శైలిలో బహుళ అంతస్తులతో నిర్మించిన ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ప్రధాన కార్యాలయాన్ని సంస్థల చైర్మన్ వేమూరి రాధాకృష్ణ పూజా కార్యక్రమాల అనంతరం ప్రారంభించారు.

### బహుజనుల జీవితాలు బాగుపడాలంటే

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలి

- పండుగ సాయన్న జీవితమంతా సమాజం కోసమే జీవించారు
- ముదిరాజులను బిసిఏలో చేర్చేందుకు ప్రయత్నిస్తాం
- కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులదే
- ముదిరాజులు విశ్వసనీయమైన వారు
- పండుగ సాయన్న జయంతి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బహుజనుల జీవితాలు బాగుపడాలంటే రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రవీంద్ర భారతిలో పండుగ సాయన్న జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

**హైదరాబాద్, అక్టోబర్ 22:** బహుజనుల జీవితాలు బాగుపడాలంటే రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రవీంద్ర భారతిలో పండుగ సాయన్న జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.భూస్వాములు తన భూమిని ఆక్రమించుకునప్పుడు పండుగ సాయన్న ఎదురుతిరిగారని, నిజాం హయాంలో దొరలు పేదల భూమి ఆక్రమిస్తుంటే.. దొరలకు వ్యతిరేకంగా దళాన్ని ఏర్పాటు చేసి పేదలకు అండగా పండగ సాయన్న నిలిచాడని గుర్తు చేశారు.సాయన్న ప్రజలకు ధాన్యం పంచడమే కాదు, పేద ఆడ పిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేసిన ఘనత ఆయనదని కొనియాడారు. సాయన్నను నిజాం పోలీసులు అరెస్టు చేస్తే నాటి వనపర్తి మహా రాణి పెద్ద ఎత్తున నిధులు చెల్లించి సాయన్నను విడిపించిన ఘన చరిత్ర కలిగిన వ్యక్తి అన్నారు.పండుగ సాయన్నను అన్యాయంగా హత్య చేశారు.. ఆయన చనిపోయి వందేళ్లు దాటినా నేటికీ నాట్లు, కోతల సమయంలో పండుగ సాయన్న పాటలు వినిపిస్తున్నాయి అని పేర్కొన్నారు.బ్రిటిష్ హయాంలో కుల గణన చేశారు.. వందేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టికుల గణన చేసినందునే ఈ రోజు బలంగా ప్రతి కులం తమ గళం వినిపిస్తోంది అని అన్నారు. ఎవరైనా కుల గణనలో తమ జనాభా తక్కువగా ఉందని భావిస్తే పూర్తి వివరాలు ఇస్తే లెక్కలు సవరిస్తాం అని హామీ ఇచ్చారు.లెక్కలు లేనందునే ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏకు మార్చలేకపోయారనీ,ఈ అంశంపై వచ్చే క్యాబినెట్‌లో చర్చిస్తాం అని,మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో అధ్యయనం (మిగతా 9లో...)



### కివీస్‌తో తొలి టీ20 మ్యాచ్..

## గెలిపించిన నమన్ ధీర్, సంజూ శాంసన్




**క్రైస్ట్‌చర్చ్:** నమన్ ధీర్ స్టన్నింగ్ బ్యాటింగ్ చేశాడు. కేవలం 15 బంతుల్లోనే అతను 42 రన్స్ చేసి నాటౌట్‌గా నిలి చాడు. అతని ఇన్నింగ్స్‌లో 5 బౌండరీలు, రెండు సిక్సర్లు ఉన్నాయి. 280 స్ట్రయిక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేశాడు. దీంతో కివీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో.. టీమిండియా 4 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. 226 రన్స్ భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే విక్టరీ ఖాతాలో వేసుకుని అయిదు మ్యాచ్‌లో సిరీస్‌లో ఆధిక్యాన్ని సాధించింది. భారత ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఆరంభంలో ఊచకోత కోశారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 93 రన్స్ జోడిం చారు. పవర్‌ప్లేలో సంజూ, అభిషేక్ .. బౌండరీలతో హోరెత్తించారు. అభిషేక్ 12 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్సర్లతో 29 రన్స్ చేశాడు. ఇక శాంసన్ 33 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 67 రన్స్ చేశాడు. కెప్టెన్ శ్రేయా స్ అయ్యర్ కూడా బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. అతను 28 బంతుల్లో 42 రన్స్ స్కోరు చేసి జట్టు విజ యంలో కీలక పాత్ర పోషించాడు.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 225 రన్స్ చేసింది. ఫిన్ అలెన్, గ్లెన్ ఫిలిప్స్ ఇద్దరూ విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. అల్లెన్ 24 బంతుల్లో 45, ఫిలిప్స్ 40 బంతుల్లో 82 రన్స్ చేశారు. టీ20ల్లో స్వదేశీ పిచ్‌పై కివీస్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. దాదా పు నాలుగేళ్లు ఇంటర్నేషనల్ క్రికెట్ దూరంగా ఉన్న భువనేశ్వర్ కుమార్ ఈ మ్యాచ్‌లో ఆడాడు. అయితే భువీ అంతగా ఆకట్టుకోలేకపోయాడు. అతని ఖాతాలో వికెట్ పడలేదు. కివీస్ ఓపెనర్ టిమ్ సీఫర్ట్ 17 బంతు ల్లో 24 రన్స్ చేశాడు. న్యూజిలాండ్ చివరి 30 బంతుల్లో 67 రన్స్ చేసింది. అర్షదీప్, అక్షర్, మయాంక్ యాదవ్‌లు చెరో ఒక వికెట్ తీసుకున్నారు.




## భూగర్భ జలాలను తోడేస్తున్న ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లు

వివరాలు...6లో..

# ఎవరికీ లేని లాభాలు..

# వేమూరికే ఎలా?

## మీడియా రంగంలో రాధాకృష్ణ మాయాజాలం

- సామాన్య జర్నలిస్టుకు వందల కోట్ల మీడియా సామ్రాజ్యమా?
- రాధాకృష్ణది ఏ జర్నలిజం?
- నిష్పక్షపాతమా? విద్వేషమా?
- నష్టాల మీడియాలో వేమూరి లాభాల పంట





కె.ఆర్ ఉన్నమాట

మీడియా రంగంలో ఒక సంచలనంగా 2002లో విజయదశమి పర్వదినాన పునఃప్రారంభమైన ఆంధ్రజ్యోతి దినపత్రిక, పదిహేడేళ్ల క్రితం పురుడు పోసుకున్న ఏబీఎన్-ఆంధ్రజ్యోతి న్యూస్ చానల్ కలిసి కొత్త భవనంలోకి అడుగుపెట్టాయి. ఆంధ్రజ్యోతి రజతోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ బుధవారం నుంచి ఒకేచోట కలిసి పని చేయడం ప్రారంభించాయి. అత్యాధునిక సదుపాయాలు, అధునాతన స్టూడియోలతో రూపు దిద్దుకున్న నూతన కార్యాలయంలో తమ ప్రయాణాన్ని ఆరంభించాయి. తమ ప్రస్థానంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాయి. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ ప్రధాన రహదారి(రోడ్ నంబర్ 82)లో నవ నిర్మాణ శైలిలో బహుళ అంతస్తులతో నిర్మించిన ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ప్రధాన కార్యాలయాన్ని సంస్థల చైర్మన్ వేమూరి రాధాకృష్ణ పూజా కార్యక్రమాల అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి యాజమాన్యంనుంచి మాట్లాడుతూ కాలక్రమంలో అనేక ఒత్తిడులు ఎదురైనా, ఒడిదుడుగులకు లోనైనా ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ సంస్థలు సాహసిక దృక్పథంతో వాటన్నింటినీ అధిగమిస్తూ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడి, పాలకులను, ప్రభుత్వాలనూ ప్రశ్నిస్తూనే ఉన్నా తప్పొప్పులు చెప్పడంలో వెనకడుగు వేయకుండా పురోగమిస్తూనే ఉన్నాయి. ఈ నైజంతోనే ఆంధ్రజ్యోతి ప్రజల గుండెల్లో, తెలుగు పత్రికారంగంలో ప్రత్యేక స్థానా న్ని సంపాదించుకుంది.సంచలనాత్మక కథనాలతో ప్రభుత్వాలు, రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసిన సందర్భాలు అనేకం. ఆంధ్రజ్యోతి తన స్వతంత్ర సంపాదకీయ వైఖరిని కొనసాగిస్తూ ప్రజల గొంతుకగా నిలవడమే లక్ష్యంగా సాగుతోంది. రాత్రికి రాత్రి పుట్టుకొచ్చిన అక్రమ ఆస్తుల పునాదులపై కాకుండా.. పట్టుదల, క్రమశిక్షణ, నిర్భీతి, దృఢ సంకల్పంతో అంచెలంచెలుగా ఎదుగుతూ.. అధికార మదపుటేనుగుల గుండెల్లో దడ పుట్టించడానికి సరికొత్తగా రూపుదిద్దుకున్నాయి అని చెప్పుకున్నారు.

ముందుగా రజతోత్సవం జరుపుకుంటున్న ఆంధ్రజ్యోతి సంస్థలకు అభినందనలు. ఓ పత్రికను కొనుగోలు చేసి దాన్ని విజయవంతంగా నడుపుతూ లాభాల బాటపట్టి స్వంతంగా కార్యాలయ భవనాలు,టీవీ స్టూడియోలు,ఎడిషన్లు స్థాపిస్తూ కార్పోరేట్ మీడియా సామ్రాజ్యాన్ని సృష్టించడం అంత తేలికైన వ్యవహారమేమీ కాదు.ఈ విషయంలో వేమూరి రాధాకృష్ణ సక్సెస్ అయ్యారు. ఈ సక్సెస్ అందరికీ సాధ్యపడుతుందా? ఎన్నో పత్రికలు నడుస్తున్నా.. అందులో ఒక్క ఆంధ్రజ్యోతి మాత్రమే ఎందుకు ఓ సామ్రాజ్యాన్నే సృష్టించగలిగింది? సాధారణ పాత్రికేయుడిగా ఉన్న వేమూరి రాధాకృష్ణ 25 సంవత్సరాల్లోనే భారీ మీడియా వ్యాపారాన్ని ఎలా అందుకోగలిగారు? అసలు పత్రికా రంగంలో లాభాలు వస్తాయా? ఇలా అనేక విషయాల మీద చర్చ చేయాల్సిన అవసరం ఉంది.ఎందుకంటే ఆంధ్రజ్యోతి నూతన భవన ప్రారంభోత్సవ సందర్భంగా ఆ యాజమాన్యం ప్రకటించుకున్న అంశాలు రెండు ఉన్నాయి..ఒకటి స్వతంత్రత,రెండు అవినీతి పునాదులు లేకుండా ఎదగడం..ఈ రెండు అంశాలను వారు ప్రస్తావించారు కాబట్టి ఇప్పుడు ఆ విషయాల మీద చర్చించాల్సిన అవసరం ఉంది.ఏదో వ్యాపార సంస్థ కొత్త భవనాన్ని ప్రారంభించుకుంటే చర్చించాల్సిన అవసరం ఉండదు.కానీ ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పుకునే మీడియాలోని లోటుపాట్లను తప్పక చర్చించాల్సిందే..

వాస్తవానికి పత్రికా రంగం అనేది వ్యాపార సంస్థ కాదు.ఒకవేళ వ్యాపార రంగమే అనుకున్నా మీడియా రంగంలో ఎటువంటి లాభాలు ఉండవు.ఉద్యోగుల వేతనాలు,పత్రిక ప్రింటింగ్ ఖర్చులు,రవాణా ఛార్జీలతోపాటు కార్యాలయాల నిర్వహణకు ఎంతో వ్యయప్రయాసలు ఉంటాయి. పోటీ ప్రపంచంలో ఇప్పుడు అగ్రశ్రేణి మీడియాలో నూటికి తొంభైతొమ్మిది మీడియాలు కార్పోరేట్ మీడియాలే.ఈ మీడియాల్లో ఉద్యోగుల వేతనాల నుంచి రంగులు,హంగుల కోసం కోట్లాది రూపాయలు వెదజల్లాల్సిందే.చావుకు,పెళ్ళికి కూడా తేడా లేకుండా రంగులు,హంగులతో పత్రికా నిర్వహణను ఆకాశానికెత్తారు.వివిధ రాజకీయ పార్టీలు స్వంతంగా మీడియాలను ఏర్పాటు చేసుకుని పత్రికలను లాభనష్టాలతో సంబంధం లేకుండా పాఠకులను ఆకర్షించడానికి అన్ని పేజీలు రంగుల్లో ముద్రిస్తూ నష్టాలకు పత్రిక కాపీలను అందిస్తున్నారు. ఇప్పుడున్న ఈనాడు,సాక్షి,ఆంధ్రజ్యోతి,నమస్తే తెలంగాణ, వెలుగు వంటి పత్రికల నిర్వహణ అంత తేలికైన వ్యవహారమేమీ కాదు.అధునాతన ప్రింటింగ్ మెషీన్లతో స్వంత ఎడిషన్లు, హైదరాబాద్‌లో భారీ కార్పోరేట్ కార్యాలయాలు,అధునాతన హంగులతో టీవీ స్టూడియోలు,క్షణక్షణం వార్తలు అందించే భారీ యంత్రాంగంతో ఈ మీడియాలు నిర్వహించబడుతున్నాయి.ఇందుకుగాను వందలకోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి.మరి ఇంత అధిక మొత్తంలో ఖర్చు చేస్తే తిరిగి లాభాలు ఎలా వస్తాయి? అన్న ప్రశ్న అతి ముఖ్యమైనది. ప్రపంచంలో ఏ వ్యాపార సంస్థ అయినా తమ ఉత్పత్తుల మీద కనీస 50 పైసలు అయినా లాభం తీసుకుని మార్కెట్‌లో అమ్మకాలు జరుపుతుంటాయి.మూల ధన పెట్టుబడిని కూడా లెక్కించుకుని వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను నిర్ణయించుకుంటాయి.ఇక్కడ పైన చెప్పుకున్నట్లు కార్పోరేట్ మీడియాల ఉత్పత్తి పత్రిక ప్రింట్ కాపీలే.మరి ఈ ప్రింట్ కాపీలను బహిరంగ మార్కెట్లో అమ్మకానికి పెడితే ఆ ప్రింట్ కాపీల మీద అన్ని ఖర్చులు పోను ఓ 25 పైసలో లేక ఓ యాభై పైసలో లాభం రావాలి.అలా వస్తుందనే కదా..వందల కోట్ల రూపాయలు వెచ్చించి మీడియా హౌజ్‌లను నడుపుతున్నది. అయితే ఇక్కడో ముఖ్యమైన అంశం గమనించాలి. ప్రపంచంలో వ్యాపార సంస్థలు తయారు చేసే ఏ వస్తువైనా దాని తయారీ ధర పోను ఎంతో కొంత లాభం చూసుకుని తమ ఉత్పత్తి ధరను నిర్ణయించి బహిరంగ మార్కెట్లో అమ్మకాలు జరుపుతారు. ఉదాహరణకు ఓ కాల్గెట్ పేస్ట్ 50 గ్రాముల వస్తువునకు ఉత్పత్తి,రవాణా,మార్కెటింగ్,ప్రచార ఇలా అన్ని ఖర్చులను చూసుకుని రూ.50 రూపాయల ఖర్చు అయితే ఇక లాభం ఓ యాభై పైసలో లేక రూపాయో దాని డిమాండ్‌ను బట్టి నిర్ణయించి అమ్మకాలు జరుపుతారు.ఈ ధర నచ్చిన వారు మార్కెట్లో కొనుగోలు చేస్తారు.తమ స్థోమత ఇష్టాఇష్టాలను బట్టి ధరలను బేరీజు వేసుకుని కొనుగోలు దారులు ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంటారు.మరి ఇప్పుడు కార్పొరేట్ మీడియా హౌజ్‌ల ఉత్తత్తి పత్రిక ప్రింట్ కాపీలు. వాస్తవానికి ఇప్పుడు ప్రింట్ కాపీల ధరల ప్రకారం ఒక్కో ప్రింట్ కాపీ తయారు కావడానికి రూ.25 నుంచి 30 రూపాయల దాకా ఉంటుంది. ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి,నమస్తే తెలంగాణ,వెలుగు వంటి పత్రికల ఒక్కో కాపీ ఇంచుమించు ఇలానే ఉంటుంది.మరి బహిరంగ మార్కెట్లో ఒక్కో ప్రింట్ కాపీని పాఠకులకు ఈ మీడియ హౌజ్‌లు అందిస్తున్నది కేవలం రూ.6 రూపాయలకే.అందులో ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు, ఏజెన్సీల కమీషన్ కలుపుకుంటే ఈ ధర మరింత తక్కువగా ఉంటుంది.అంటే ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి,నమస్తే తెలంగాణ,వెలుగు వంటి కార్పోరేట్ పత్రికలు తమ ప్రింట్ కాపీల ఒక్కదానిని పాఠకులకు దాదాపు 20 నుంచి 25 రూపాయల నష్టానికి అందిస్తున్నాయనే విషయం ఆశ్చర్యం కల్గించే అంశం.ప్రపంచంలో ఏ వ్యాపార సంస్థ ఇంత నష్టాలకు తమ ఉత్పత్తులను అమ్ముకోదు.ఒక్క కార్పోరేట్ మీడియాలు మాత్రమే తమ ఉత్పత్తులను నష్టాలకు అమ్ముకుంటున్నాయి.అంటే పత్రిక ప్రింట్ కాపీలు అమ్ముకుంటే లాభాలు రావన్నది పచ్చి నిజం అని అర్థం చేసుకోవాలి.అంటే ఇక్కడ ఆంధ్రజ్యోతి పత్రిక అధిక లాభాలు రావడానికి పత్రిక ప్రింట్ కాపీలు అమ్మడం ద్వారా పొందలేదన్నది యథార్థం.మరి పత్రిక ప్రింట్ కాపీల అమ్మకాల మీద లాభాలు రానప్పుడు మరి మీడియా యాజమాన్యాలు వందల కోట్ల సామ్రాజ్యాలకు ఎలా ఎగబాకుతున్నాయన్నది? ప్రశ్నార్థకం.తమ పత్రికకు అధిక పాఠకాదరణ ఉన్నందును వందల కోట్ల రూపాయల ప్రకటనలు వస్తున్నాయని అందుకే వందల కోట్ల లాభాలు కార్పోరేట్ మీడియాలు సంపాదించాయా? అని చర్చిద్దాం.అటు ప్రింట్ కాపీల్లో భారీ నష్టాలు ఉన్న విషయం తెల్సిందే.ఇక ప్రకటనల ద్వారా వందల కోట్లను సంపాదించడం కుదిరేపని కాదు. పండుగలు,క్యాలండర్లు,కార్పోరేట్ ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం ఉద్యోగుల వేతనాలు, కార్యాలయాల నిర్వహణకే సరిపోదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పత్రికలకు ప్రభుత్వ,ప్రైవేటు వ్యాపార ప్రకటనల్లో భారీ స్థాయిలో తగ్గుదల ఉంది.అయినా భారీ స్థాయిలో ప్రకటల ద్వారా ఆదాయం వచ్చినా ఆ మొత్తం ప్రింటింగ్ రోజువారీ ఖర్చు పూడ్చుకోవడానికే సరిపోతుంది.ఇక ఖరీదైన బహుళ అంతస్తుల కార్యాలయాలు,స్వంత ప్రింటింగ్ ఎడిషన్లు, స్టూడియోల ఏర్పాటు అనేది జరిగే పనికాదు.మరి ఆంధ్రజ్యోతి సంస్థ తన స్వంత కాళ్ళ మీద, స్వతంత్ర మీడియా నిర్వహణ ద్వారా ఈ స్థాయికి ఎదిగామన్నది అవాస్తమే.అంటే ప్రింట్ కాపీల అమ్మకాలు,ప్రకటలన మూలంగా ఏ మీడియా హౌజ్‌కు వందల కోట్ల లాభాలు దక్కవన్నది నూటికి నూరుశాతం నిజం.మరి ఈ విషయంలో ఆంధ్రజ్యోతి అయినా సాక్షి అయినా ఒక్కటే.అయితే సాక్షి,నమస్తే తెలంగాణ,వెలుగు వంటి పార్టీ అనుబంధ పత్రికలు,మీడియాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం మీడియాలను లాభాల కోసం కాకుండా ఏర్పాటు చేసుకుంటాయి.స్వంత భజన చేయడానికి,ప్రత్యర్థి పార్టీల మీద బురద జల్లడానికి మీడియా హౌజ్‌లను ఏర్పాటు చేసుకుని నిర్వహిస్తుంటాయి.ఇందుకోసం ఓ బడ్జెట్‌ను ముందుగానే ఏర్పాటు చేసుకుని తమ రాజకీయ ప్రయోజనం కోసం మీడియా హౌజ్‌లను నిర్వహిస్తుంటాయి.ఈ క్రమంలో వాటికి ప్రతీ సంవత్సరం నష్టాలే ఉంటాయి.ఈ నష్టాలు ఎంత? ప్రతీ ఏడు ఎంత ఖర్చు చేయాలన్నది రాజకీయ పార్టీల మీడియాలకు ఓ లెక్క ఉంటుంది. ఆ లెక్క ప్రకారం పత్రికలను, ఛానెళ్లను నష్టాలకు నడిపిస్తుంటాయి. ఇక ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా స్వతంత్రంగా మీడియాల నిర్వహణలో లాభాలు అన్నది.. అందులో వందల కోట్ల రూపాయల ఆర్జన అన్నది పూర్తిగా అవాస్తవం.అంటే ఆంధ్రజ్యోతి పత్రిక తనే చెప్పుకున్నట్లు.. ఏపార్టీకి కొమ్ముకాయకుండా స్వతంత్రంగా వందలకోట్ల మీడియా సామ్రాజ్యాన్ని సృష్టించగలిగాం అన్న దాంట్లో నిజం లేదు. వాస్తవానికి పత్రికా సామ్రాజ్యంలో వందల పత్రికలు నిర్వహించబడుతున్నాయి.ఇలాంటి వాటిలో ఏ ఒక్క పత్రిక నిర్వహణ లాభాల్లో లేదు.వృత్తిమీద మమకారాన్ని చంపుకోలేక అనేక మంది జర్నలిస్టులు స్వంత పత్రికలను నడుపుతున్నారు.నిత్యం అనేక వ్యయప్రయాసలకోర్చుతూ ప్రజాసమస్యల మీద తమ కలాలను,గళాలను ఎత్తుతూ అశేష పాఠకాదరణ దక్కించుకున్నా ఏ ఒక్కరూ మీడియాలో లాభాలను అందుకోలేదన్నది ముమ్మాటికీ నిజం.మీడియాల నిర్వహణతో ఏ ఒక్కరికి సాధ్యపడని లాభాల ఆర్జన ఒక్క వేమూరి రాధాకృష్ణకే ఎలా సాధ్యమైంది? ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా,స్వతంత్రంగా ఉన్నది ఉన్నట్లుగా ఎలాంటి పక్షపాతం లేకుండా వార్తలు రాస్తూ వందల కోట్ల సామ్రాజ్యాన్ని వేమూరి ఎలా స్థాపించగలిగారు? ఈ ప్రశ్నలకు సమాధానం ఖచ్చితంగా రాధాకృష్ణనే తెలియజేయాలి. తాము పత్రికను ఎంతకు కొనుగోలు చేశాం? నిర్వహణకు ఎంత ఖర్చు అవుతోంది? ప్రింట్ కాపీలు ఎన్ని అమ్ముతున్నాం? ఎంత లాభాలు వచ్చాయి? ఎంత జీఎస్టీ కట్టాం? అనే విషయాలను కూడా ధైర్యంగా ప్రకటించాలి.అప్పుడు ఈ విజయ రహస్యం తెలుసుకుని నష్టాలతో అనేక వ్యయప్రయాసలకోర్చి పత్రికలు నడుపుతున్న వందలాదిమంది పేద జర్నలిస్టులు లాభాలబాటపడుతారు? కదా? ..ఇక నిష్పక్షపాత పాత్రికేయం తమదని, ఎలాంటి అవినీతి పునాదుల మీద రాత్రికి రాత్రే ఏర్పడలేదని ఆంధ్రజ్యోతి పత్రిక యాజమాన్యమే ప్రకటించింది. అయితే ఆంధ్రజ్యోతి పత్రిక ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తున్నది, ఏ నేతకు సాగిలపడింది ఆ పత్రిక ప్రతీ అక్షరంలో తెల్సిపోతుంది. అసలు పత్రిక కొనుగోలు చేసినప్పుడే అనేక ఆరోపణలు వచ్చాయి. ఇంత ధనం ఓ సామాన్య జర్నలిస్టుకు ఎక్కడిదని?సర్వత్రా ప్రశ్నలు ఉన్నాయి. ఇప్పటికీ ఆ ప్రశ్నలకు జవాబే లేదు.ఇక తాము స్వంతంత్రంగా ఉన్నామని,ఎవరికి భజన చేయకుండా ఈ స్థాయికి వచ్చామని చెప్పుకునేదంతా కేవలం స్వంత భజనేనన్నది ఆ పత్రిక,మీడియా వార్తలను చూస్తే తెల్సిపోతుంది. బొత్స సత్యనారాయణ మేనల్లుడు వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తే అది వైసీపీకి షాక్..వైసీపీ క్లోజ్ అంటూ ఆంధ్రజ్యోతిలో ఇటీవలే ఓ వార్త వచ్చింది.ఇక వంగవీటి రాధాకృష్ణ తెలుగుదేశానికి రాజీనామా చేస్తే అది తెలుగుదేశానికి షాక్.. తెలుగుదేశం క్లోజ్ అని అదే ఆంధ్రజ్యోతిలో వార్త రాలేదు. కేవలం పవన్ కల్యాన్ సమక్షంలో జనసేనలో చేరిన వంగవీటి రాధాకృష్ణ అని వార్తమే ఇదే ఆంధ్రజ్యోతిలో వార్త చూశాం.బొత్స మేనల్లుడికన్నా వంగవీటి రాధాకృష్ణ బాగా ప్రాబల్యం,బలం ఉన్న నేత.మరి అలాంటి నేత తెలుగుదేశానికి రాజీనామా చేస్తే అది తెలుగుదేశానికి షాక్ కాదు..ఇదే ఆంధ్రజ్యోతి జర్నలిజం విలువలు... దాని వార్తల నిష్పక్షపాతత.ఇలాంటి విషయాలు ప్రతీ రోజూ లెక్కలేనన్ని ఆ పత్రికలో ప్రతీ పేజీలో కన్పిస్తూనే ఉంటాయి. మరి నిష్పక్షపాతం ఎక్కడ? నీతివంతమైన జర్నలిజం ఎక్కడో వేమూరి రాధాకృష్ణనే చెప్పాలి.తనే స్వయంగా చెప్పుకున్నట్లు .. కిరోసిన్‌ని పక్క రాష్ట్రాల నుంచి అక్రమంగా రవాణా చేసి బతికే సామాన్య కుటుంబం నుంచి వచ్చామని మరి అలాంటి సైకిల్ మీద తిరిగే ఓ సామాన్య పాత్రికేయుడు నేడు వందల కోట్ల మీడియా సామ్రాజ్యాన్ని అదీ నష్టాలు వచ్చే రంగంలో ఎవరికీ కొమ్ముకాయకుండా, తెరవెనుక ఎవరూ లేకుండా స్థాపించారంటే నమ్మేవారు ఉంటే ఉండొచ్చు.కానీ వేమూరి రాధాకృష్ణ జర్నలిజంలో స్థాపించిన వందలకోట్ల సామ్రాజ్యం వెనక ఉన్న నీలినీడలను కూడా నమ్మేవారుంటారు.నీతిని వీడకుండా నిజాన్ని కప్పిపుచ్చకుండా స్వామి సేవ చేయకుండా ఉన్నది ఉన్నట్లుగా రాయడమే జర్నలిజం. అయితే తమకు నచ్చిన నేతనో, పార్టీనో ఆకాశానికెత్తడం జర్నలిజంలో కొద్ది సంవత్సరాలుగా కొనసాగుతున్న పరిణామం.దీనివల్ల ఆయా మీడియా సంస్థలకు ఎంతో కొంత లాభం చేకూరి ఆ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత దొరుకుతుంది. దీన్ని పెద్దగా తప్పుపట్టాల్సిన పని లేదు. కానీ ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునేవరకు ఓ పార్టీనో లేక వ్యక్తిపైనో వ్యతిరేక వార్తలు రాస్తుంటే దాన్ని జర్నలిజం అనరు. అలాంటి పాత్రికేయాన్ని విషం కక్కటం అంటారు. ఇలా నిత్యం విషం కక్కే పాత్రికేయానికి పితామహులుగా ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ పిలవబడుతున్నారనే ప్రచారం ఉన్నది. యేండ్ల కొద్ది ఆయన రాతలన్నీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మీద ఆయన తదనంతరం వైఎస్ జగన్ మీదనే ఉంటున్నాయి. అటు టీవీ షోలో కూడా వైఎస్ జగన్ పేరు ఎత్తంది ఆయన షో నడవదు. వేమూరి రాధాకృష్ణ ఎంత గొప్ప జర్నలిస్టు అంటే ప్రధానమంత్రి, ఓ ముఖ్యమంత్రి ఏకాంతంగా చేసిన చర్చలను కూడా తను స్వయంగా చూసినట్లు, విన్నట్లు పూసగుచ్చినట్లుగా రాయగల నేర్పరి. తనకు నచ్చిన పార్టీ నేతలకు ఆకాశానికెత్తడం, తను ద్వేషించే నేతలపై నిత్యం విషం కక్కడంలో వేమూరి రాధాకృష్ణ తర్వాతనే ఎవరైనా. వాస్తవానికి వేమూరి రాధాకృష్ణ మంచి పాత్రికేయులే. ఎన్నో కష్టనష్టాకోర్చి ఓ పత్రికా సామ్రాజ్యాన్ని సృష్టించగలిగారు. ఇది నిజంగా అభినందనీయమే. అయితే ఓ సామాన్య పాత్రికేయుడికి ఇంత పాత్రికేయ సామ్రాజ్యాన్ని సృష్టించడం ఎలా సాధ్యపడింది? తెరవెనక ఎవరున్నారు? ఇవన్నీ తర్వాత వ్యాసాల్లో చర్చించవచ్చు. అయితే ఓ సామాన్య పాత్రికేయుడు ఓ పెద్ద పత్రికను కొని దాన్ని విజయవంతంగా నడపడం విషయంలో వేమూరి రాధాకృష్ణ చరిత్ర సృష్టించారు. అయితే అదే సమయంలో నిజాయితీగా ఉండాల్సిన జర్నలిజాన్ని నిత్యం విషం కక్కే జర్నలిజంగా మార్చిన ఘనత కూడా ఆయనకే దక్కింది. ఇలా రెండు విషయాల్లో వేమూరి రాధాకృష్ణకు ప్రపంచ స్థాయిలో ఉండే ఏదైనా బహుమతులు ఉంటే ఇవ్వవచ్చు. ఆయనకు పోటీ మరే పాత్రికేయుడు దరిదాపుల్లో లేరనే చెప్పవచ్చు. వేమూరికి ఉన్న స్వామి భక్తిని ఎవరూ శంకించలేరు. తమ ప్రభుత్వం మీద ఈగవాలనీయకుండా నారా చంద్రబాబు నాయుడు కూడా వేమూరి రాధాకృష్ణ మాదిరిగా కష్టపడటం లేదు. ఇందులో ఎలాంటి తప్పు లేదు. ఎందుకంటే తన ఎదుగుదల వెనక నారా చంద్రబాబు నాయుడు ఉన్నారనేది జగమెరిగిన సత్యం. తనకు మేలు చేసినవారిని మర్చిపోకపోవడం గొప్ప లక్షణం. ఇంతటి గొప్ప లక్షణాన్ని కొనసాగిస్తున్న వేమూరి రాధాకృష్ణను నిజంగా అభినందించాల్సిందే. అయితే తమ నేత చంద్రబాబును ఆరాధిస్తూ ఆకాశానికెత్తితే పెద్దగా తప్పుపట్ట లేం. ఎందుకంటే ఇప్పుడు నడుస్తున్నవన్ని పార్టీ పత్రికలు, మీడియాలే కదా? సాక్షి మీడియా వైఎస్ జగన్ గురించి రాసుకుంటుంది..ఆంధ్రజ్యోతి మీడియా నారా చంద్రబాబు నాయుడు గురించి రాసుకుంటుంది..రెండింటికీ పెద్ద తేడా లేదు. ఇక ఆయన ప్రతీ వారం కొత్త పలుకు అనే శీర్షికన రాసే దాంట్లో కొత్తదనమేమీ ఉండదు. ప్రతీ అక్షరం వైఎస్ జగన్‌పైన విషం కక్కడమే. ఇక ఓపెన్ ఆర్ట్ విత్ ఆర్కే అనే టీవీ షోలో కూడా వైఎస్ జగన్‌ని ఎదురించిన ఎమ్మెల్యేలో లేక ఎంపీలో లేక వైఎస్ జగన్‌కి వ్యతిరేకంగా మాట్లాడే నేతలతో చర్చించడమే ఈ షో ముఖ్య ఉద్దేశ్యంలా ఉన్నది. ఇలా యేండ్ల తరబడి ఒక కుటుంబాన్ని ద్వేషిస్తూ జర్నలిజాన్ని కొనసాగించడం ఒక్క రాధాకృష్ణకే చెల్లించింది. అయితే ఇదంతా ప్రజలు, పాఠకులు గమనించారు కాబట్టే మునుపటి ఆంధ్రజ్యోతి మీడియాకు ఉన్న విశ్వసనీయత ప్రజల్లో నేడు లేకుండా పోయింది. ఆయన అంతే రాస్తారులే అని పాఠకులు తేలిగ్గా తీసుకుంటున్నారు. ఇక తను మేలు చేయాలనుకునే చంద్రబాబు నాయుడుకి కూడా వేమూరి రాధాకృష్ణ కావాల్సినంత నష్టాన్ని చేస్తున్నారు. ఉన్న విషయాలను దాచిపెట్టి చంద్రబాబును అహో.. ఒహో..రాజాధిరాజా..రాజ విక్రమార్క అంటూ తను నిత్యం రాసే వార్తలతో చంద్రబాబు తన తప్పులను సరిచేసుకోలేక ఓ భ్రమలో ఉండి దారుణంగా విఫలమవుతున్నారని స్వయంగా తెలుగుదేశం కార్యకర్తలే వేమూరి రాధాకృష్ణ మీద మండిపడుతున్నారు. అసలు ఇంతలా ఓ పార్టీ పత్రికకన్నా దారుణంగా జర్నలిజాన్ని తీసుకెళితే ఆ పార్టీ కార్యకర్తలు మాత్రమే పత్రికను చదువుతారు తప్ప పాఠకులు ఎవరు చదువుతారు? ఈ విషయం అన్ని పత్రికలకు వర్తిస్తుంది. సాక్షి అయినా ఆంధ్రజ్యోతి అయినా పార్టీ పత్రికలుగా చెలామణి అయితే వాటిని కేవలం ఆయా పార్టీ కార్యకర్తలు మాత్రమే చదువుతారు తప్ప పాఠకులు ఆ పత్రికల మడతలు విప్పరని పలువురు సీనియర్ పాత్రికేయులు అభిప్రాయపడుతున్నారు. తమది ఓ పార్టీ పత్రికగా అని బహిరంగంగా చెప్పుకుని స్వామి భక్తి ప్రదర్శిస్తే తప్పులేదు. ఇష్టమున్నవాళ్లు ఆ పత్రికను చదువుతారు..ఇష్టం లేని వారు పక్కన పడేస్తారు. కానీ నిష్పక్షపాతం అనే ముసుగేసుకుని నిత్యం తమకు నచ్చని వ్యక్తులను ద్వేషించడం..నచ్చిన వ్యక్తులను ఆకాశానికెత్తడం అనే పాత్రికేయాన్ని కొనసాగిస్తే అది ముమ్మాటికి పత్రికా విలువలను నడిబజార్లో తాకట్టుపెట్టడమే. అందుకే ప్రతీ వారం వేమూరి రాధాకృష్ణ వ్యాసాల మీద ఆయన రాస్తున్న అంశాల మీద చర్చించాల్సి వస్తోంది. ఎప్పుడైతే వేమూరి తన పత్రిక లేదా టీవీ ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ అనుబంధ మీడియా అని బహిరంగంగా ప్రకటించేవరకు వేమూరి వ్యాసాల మీద చర్చించడం జరుగుతూనే ఉంటుంది.నిష్పక్షపాత ముసుగువేసుకుని నీతులు చెబితే అది ఖచ్చితంగా పత్రికా ధర్మానికి విరుద్ధమే.అన్ని వ్యవస్థల్లోని తప్పొప్పుల మీద మీడియాలు రాస్తున్నప్పుడు మీడియాల్లోని తప్పొప్పులు..లోగుట్టులు..లాలూచీ వ్యవహారాల మీద బరాబర్ రాయాల్సిందే.. అందుకే వేమూరి ఆంధ్రజ్యోతి రజతోత్సవ వేళను చర్చించక తప్పలేదు.వైఎస్ షర్మిల కుమార్తె వివాహం ఇంటి వ్యవహారం.ఈ విషయంలో జర్నలిజం విలువలకు విరుద్ధంగా ఛీ..జగన్ అంటూ తప్పుడు హెడ్డింగులు ఆంధ్రజ్యోతి మీడియాలో వచ్చినప్పుడు ఆంధ్రజ్యోతి రజతోత్సవ వేళ అధునాతనమైన ఖరీదైన బహుళ అంతస్తుల కార్యాలయ ప్రారంభోత్సవం ఓ సామాన్య జర్నలిస్టు చేయగలగడంపైన చర్చించడంలో ఎలాంటి తప్పులేదుకావచ్చు.ఇంతస్థాయి ఊరకనే రాలేదు..అవినీతి పునాదుల మీద ఏర్పడలేదని వేమూరి రాధాకృష్ణనే చెప్పుకుంటున్నప్పుడు అసలు పత్రికా రంగంలో లాభాలు ఉంటాయా? ఉంటే ఎలా సంపాదించవచ్చు? ఖరీదైన వందల కోట్ల బహుళ అంతస్తుల కార్యాలయాలు,స్టూడియోలు ఎలా స్థాపించవచ్చు? నిత్యం ఓ వ్యక్తికి కొమ్ముకాస్తూ అబ్బే..మాది నిష్పక్షపాత జర్నలిజం..మాదే నిజమైన పాత్రికేయం అంటూ జనాలని నమ్మించడం ఎలా? ఇలా అనేక చిట్కాలు..పాఠాలు వేమూరి తన పత్రిక ద్వారా చెప్పగలిగితే వందలాది మంది పాత్రికేయులు, పత్రికల నిర్వాహకులు నేర్చుకుని తాము కూడా ఎవరికి కొమ్ముకాయకుండా నిజాయితీగా, నిష్పక్షపాతంగా వార్తలు రాసుకుంటూ హైదరాబాద్ మహానగరంలో తాముకూడా ఖరీదైన బహుళ అంతస్తుల కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని ముఖ్యమంత్రులనే కార్యాలయాలకి రప్పించుకుని కాలుమీద కాలు వేసుకుని ఇంటర్వ్యూలు, వెటకారపు మాటలు మాట్లాడే బతుకు పాఠం నేర్చుకుంటారు కదా? వేమూరి గారు ఈ వారం కొత్తపలుకులో ఈ మీ ఎదుగుదల వెనక ఉన్న విజయసూత్రాలను జర రాయండి.

..................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**



# ఘనంగా పండుగ సాయన్న జయంతి

**కాసాని వీరేష్ ముదిరాజ్‌తో కలిసి నివాళులర్పించిన మనోహరాబాద్ నాయకులు**

**వాస్తవం : మనోహరాబాద్:**

నిజాం పాలనలో దొరలు,భూస్వాముల అన్యాయాలు,దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి,పేదలు,నిరుపేదల పక్షాన నిలిచిన వీరుడు పండుగ సాయన్న జయంతి సందర్భంగా గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్‌తో కలిసి మనోహరాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్,పండుగ సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,ఆయన సేవలను స్మరించుకున్నారు. పేదలు,బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. పండుగ సాయన్న ఆశయాలు,పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంగం పాల్గొన్నారు .

# కేటీఆర్,హరీశ్ రావులను కలిసిన పాలాట సర్పంచ్



**వాస్తవం : మనోహరాబాద్:**

విజయదశమి పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రులు,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్),తన్నీరు హరీశ్ రావులను పాలాట సర్పంచ్ నీలం సాయికుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.గురువారం మనోహరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారు కేటీఆర్,హరీశ్ రావులను ప్రత్యేకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు.దసరా పర్వదినం రాష్ట్ర ప్రజలం దరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వ ర్యాలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,మాజీ సర్పంచ్ పూల అర్జున్,కుచారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్,పలువురు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భూ తగాదాలకు తావులేకుండా

# పక్కాగా భూ రీ సర్వే నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**వాస్తవం : మనోహరాబాద్:**

భూ తగాదాలను పరిష్కరించి,రైతులకు ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా భూ రీ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సర్వే ప్రక్రియలో కచ్చితమైన వివరాలను సేకరించి,పారదర్శకంగా భూముల కొలతలు చేపట్టాలని సూచించారు.గురువారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో కొనసాగుతున్న భూ రీ సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న తీరును,అధికారులు చేపడుతున్న చర్యలను సమీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,భూ రీ సర్వే విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి,ఎలాంటి తప్పులకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు.రైతుల మధ్య భూ సంబంధిత వివాదాలు తలెత్తకుండా,భూముల హద్దుల విషయంలో స్పష్టత ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఇప్పటికే 1,200 ఎకరాల్లో భూ సర్వే నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ వెల్లడించారు.క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి వివరాలతో సర్వే చేపట్టి,భూ రికార్డుల్లో కచ్చితత్వాన్ని పాటించాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే కీలకమని,ఈ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, ఏడీ ల్యాండ్ సర్వే కిషన్,తహసీల్దార్ ఆంజనేయులు,డిప్యూటీ తాసిల్దార్ కౌశికి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు,సర్పంచ్ అనూష,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా ఉత్సవాలు



**వాస్తవం :శేరిలింగంపల్లి**

ఆర్.బి.ఆర్ టవర్స్, మియాపూర్‌లో బతుకమ్మ,దసరా నవ రాత్రి 2026 ఉత్సవాలను అత్యంత వైభవంగా ఉత్సాహ భరితంగా జరుపుకున్నారు.అధ్యక్షులు శ్రీ ఆర్. ఓంప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మార్గదర్శకత్వం, సహకారంతో, 11 రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవంలో కమిటీ సభ్యులు, ఆర్.బి.ఆర్ కుటుంబ సభ్యులు, వాలంటీర్లు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా కృష్ణ పటేల్, నాగేష్ పటేల్, ప్రశాంత్ గౌడ్, భాస్కర్ గౌడ్, సతీష్ గౌడ్,వెంకట్ బ్లాక్‌కు చెందిన ఎన్. ఆశిష్ గౌడ్ సౌజన్యంతో జరిగిన సాం స్కృతిక కార్యక్రమాలు, దండియా ఆటలకు , అధ్యక్షులు బహు మతులు అంద చేశారు.శృతి బ్లాక్‌కు చెందిన టి. సాయి విష్ణు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.80,000/- కు 100 గ్రాముల వెండి నాణెం వేలంను గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అమర్, శ్రీకాంత్, అంజి రెడ్డి, సురేష్ కుమార్, కృష్ణ మోహన్, గోవింద్ నాయక్, రమణ, ఆర్ కే రెడ్డి, గండి సురేష్, లక్ష్మణ్, సత్యనారాయణ, వేమా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆశిష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : సిరిసిల్ల**

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వేడుకలు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి సౌజన్య, జిల్లా సహకార శాఖ అధికారి రామ కృష్ణ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వాస్తవం: చందుర్తి:** చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థులు చాలా కాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకుని, పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం, అప్పటి అనుభవాలను గుర్తు చేసుకో వడంతో ఆహ్లాదకరంగా సాగింది.పూర్వ విద్యార్థులు తమ చదువుకు పునాది వేసిన పాఠశాల,ఉపాధ్యాయులను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.

# శిథిలావస్థలో దాసి రెడ్డిగూడెం కోట బురుజులు

**వాస్తవం : వలిగొండ**

వలిగొండ మండల కేంద్రంలో దాసి రెడ్డిగూడెం కోట బురు శిథిలావస్థకు చేరుతుండగా ఆ గ్రామ యువకులు డెవలప్మెంట్ ఫోరం అని ఒక కమిటీని వేసుకొని బురుజును రిపేరు చేయించారు. ఇప్పుడు చాలా అందంగా ఆ కోట బురుజుకు సోకేస్ లైట్లు డిజైన్ లైట్లు పెట్టి ఆ గ్రామ ప్రజలను సంతోషపరుస్తున్నారు. దసరా పండగ రో జున కోట బురుజు మీదికి వెళ్లి సాయంత్రం 4 గంటలకు గ్రామ ప్రజలు మరికొందరు పెద్దలు యువకులు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాపోలు గోపి పాల్గొన్నారు. వలిగొండ పట్టణానికి గత చరిత్రతో ముడిపడిన ఎన్నో ఆనవాళ్లు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. అందులో కోట బురుజులు కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు . కాలం మారింది పాలన మారింది. పట్టణం రూపు రెక్కలు మారాయి కానీ నాటి నిర్మాణాలకు గుర్తుగా మిగిలిన ఇటువంటి కట్టడాలు మాత్రం గతాన్ని మన కళ్ళ ముందు నిలబెడుతున్నాయి. నాటి కాలంలో నాటి కాలంలో గ్రామాలు పట్టణాలు రక్షణ కోసం కోటలు ప్రహరీ గోడలు బురుజులు నిర్మించడం ఆనవాయితీగా ఉండేది .శత్రువుల కదలికలను



దూరం నుంచే గమనించేందుకు గురుజులను ఉపయోగించే వారని చరిత్ర కట్టడాలపై ఉన్న సాధారణ ఆధారాలు సూచిస్తున్నాయి. వలిగొండలో మిగిలి ఉన్నట్లు చెప్పబడుతున్న కోట బురుజులు కూడా స్థానిక చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఆనవాలుగా ఉండే అవకాశం ఉంది. అయితే వీటి నిర్మాణం కాలం ఏ పాలకుల కాలంలో నిర్మించారనే అంశాలపై పురావస్తు శాఖ లేదా చరిత్ర పరిశోధకుల నుంచి అధికారిక నిర్ధారణ అవసరం ఉంది. ప్రాంత అభివృద్ధి ఎంత అవసరమో చరిత్రక వారసత్వాన్ని కాపాడుకోవడం కూడా అంతే అవసరం అభివృద్ధి పేరుతో పురాతన ఆనవాళ్లు కనుమరుగైతే వాటికి తిరిగి నిర్మించడం సాధ్యం కాదు అందుకే వలిగొండలో ఉన్నట్లు చెప్పబడుతున్న కోట బురుజులను సంబంధిత అధికారులు పరిశీలించి వాటి చారిత్రక ప్రాధాన్యతను గుర్తించాలి అవసరమైతే పురావస్తు శాఖ నిపుణాలతో సర్వే చేయించి కట్టడం చరిత్రను అధికారికంగా నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అంటున్నారు. ఆ దిశగా పాల



కులు దృష్టి నిలపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శివ్వారం మొసళ్ల అభయారణ్యంలో మళ్లీ సందడి

**అన్నారం బ్యారేజీ పిల్లర్లు కుంగడంతో తగ్గిన నీటి నిల్వ**

**కనిపిస్తున్న మొసళ్ల ఆనవాళ్లు**

**పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సందర్శకుల విజ్ఞప్తి**

**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని శివ్వారం మొసళ్ల అభయారణ్యంలో మళ్లీ సందడి నెలకొంటోంది. గోదావరి నది తీరంలో ఉన్న ఈ అభయారణ్యంలో మొసళ్ల ఆనవాళ్లు కనిపిస్తుండటంతో పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు ఆసక్తి కనబరుస్తున్నారు. అన్నారం బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో నీటి నిల్వ తగ్గి, బ్యాక్‌వాటర్ ప్రభావం తగ్గిన నేపథ్యంలో మొసళ్ల ఆనవాళ్లు కనిపిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

**1987లో ఏర్పాటైన అభయారణ్యం**

మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పరిధిలో గోదావరి నదీ తీరాన్ని ఆనుకుని సుమారు 36.29 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో శివ్వారం మొసళ్ల అభయారణ్యం విస్తరించి ఉంది. 1987లో ఏర్పాటు చేసిన ఈ అభయారణ్యంలో మార్ష్ జాతికి చెందిన మొసళ్లు నివసిస్తాయి. వీటినే మగ్గర్ మొసళ్లు అని కూడా పిలుస్తారు. నీటిలోనే కాకుండా భూమిపైనా సంచరించగల ఈ మొసళ్ల మనుగడకు ఇక్కడి సహజ వాతావరణం అనుకూలంగా ఉంటుంది.

**బ్యారేజీ పిల్లర్లు కుంగడంతో తగ్గిన నీటి నిల్వ!**

గోదావరి నదిపై నిర్మించిన అన్నారం బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో నీటి నిల్వపై ప్రభావం పడింది. గతంలో బ్యారేజీ బ్యాక్‌వాటర్ కారణంగా శివ్వారం అభయారణ్యం పరిసరాల్లో నీరు అధికంగా నిల్వ ఉండేది. దీంతో మొసళ్ల సంచారాన్ని గుర్తించడం కష్టంగా మారింది. ప్రస్తుతం నీటి నిల్వ తగ్గడంతో మొసళ్ల ఆనవాళ్లు కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామం పర్యాటకులు, జంతు ప్రేమికుల్లో ఆసక్తిని పెంచుతోంది.

**అభివృద్ధి చేస్తే పర్యాటక రంగానికి ఊతం!**

ప్రకృతి అందాలు, గోదావరి నదీ పరిసరాలు, మొసళ్ల ఉనికితో ప్రత్యేకతను సంతరించుకున్న



శివ్వారం అభయారణ్యాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సందర్శకులు కోరుతున్నారు. పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సమాచార బోర్డులు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచిస్తున్నారు. అటవీశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అభయారణ్యాన్ని అభివృద్ధి చేస్తే మంచిర్యాల జిల్లాకు మరింత పర్యాటక గుర్తింపు లభించే అవకాశం ఉందని స్థాని కులు అభిప్రాయపడుతున్నారు. అదే సమ యంలో మొసళ్ల సహజ ఆవాసాలను పరి రక్షిస్తూ, పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. గోదావరి తీరాన ప్రకృతి ఒడిలో ఉన్న శివ్వారం మొసళ్ల అభయారణ్యానికి తగిన ప్రోత్సాహం లభిస్తే, ఇది మంచిర్యాల జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతంగా ఎదిగే అవకాశం ఉంది. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి అభయారణ్య అభివృద్ధికి చర్యలు చేపట్టాలని పర్యాటకులు కోరుతున్నారు.

# ఘనంగా కొమురం భీం జయంతి

**వాస్తవం : జైపూర్**



ఆదివాసీ ముద్దుబిడ్డ, పోరాట యోధుడు కొమురం భీం జయంతి వేడుకలను జైపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కమిటీ జైపూర్ మండల అ ధ్యక్షుడు బిస్కుల రవి ఆధ్వర్యంలో జైపూర్ మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కొమురం భీం చేసి న పోరాటాలను స్మరించుకున్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఆయన సాగించిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం కొమురం భీం చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై పూర్ సర్పంచ్ కూన భాస్కర్, మంచిర్యాల జిల్లా తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడు బైర్నేని అశోక్, జైపూర్ మండల ప్రచార కార్యదర్శి పళ్ల రాజు కుమార్‌తో పాటు నాయక్‌పోడ్ కులస్థులు, ఆదివాసీ నాయకులు పాల్గొని కొమురం భీంకు నివాళులర్పించారు.

**బైకు అదుపుతప్పి**

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**వాస్తవం : ధర్మారం :**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం గ్రామం కమ్మర్ ఖాన్ పేట బుధవారం రోజున రాత్రి గ్రామ శివారులో బైకు అదుపు తప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన జువ్వాది రాధాకృష్ణ( 23) అనే యువకుడు మృతిచెందగా అతని వెంట ఉన్న బుర్ర సాయి (21) అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు మృతుడు తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎంబడి శ్రీకాంత్ తెలిపారు..



## 85 రోజులు గడిచినా 18 ఆర్టిఐ దరఖాస్తులకు సమాచారం

# ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏంటో ?

### డిఆర్ డిఎ నిధులు ఐదేళ్ల ఆడిట్ నివేదికలు, పెండింగ్ దరఖాస్తుల వివరాలు వెల్లడించాలి : కాటా కుమారస్వామి



**వాస్తవం : చెన్నారావుపేట**

వరంగల్ జిల్లా డిఆర్ డిఎ/ఎస్ఈఆర్ పి పరిధిలో ప్రభుత్వ నిధుల మంజూరు విడుదల, ఖర్చులు,స్వయం సహాయక సంఘాలకు అందించిన ఆర్థిక సహాయం, స్త్రీనిధి రుణాలు, ఆడిట్ నివేదికలు తదితర అంశాలపై సమాచార హక్కు చట్టం,2005 కింద ఇప్పటికే సుమారు 18 ఆర్టిఐ దరఖాస్తులు సమర్పించినప్పటికీ,సుమారు 85 రోజులు గడిచినా పూర్తి సమాచారం అందలేదని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాటా కుమారస్వామి తెలిపారు.ఈ నేపథ్యంలో సంబంధిత సమాచారాన్ని కోరుతూ తాజాగా రాష్ట్రస్థాయి ఎస్ సి ఆర్ పి కార్యాలయానికి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మరో ఆర్టిఐ దరఖాస్తు పంపినట్లు వెల్లడించారు.ప్రభుత్వ నిధుల నుంచి ఎంత మొత్తం మంజూరైంది,ఎంత విడుదలైంది,ఎంత ఖర్చు చేశారు,ఏయే పనులకు ఖర్చు పెట్టారు,ఖర్చులకు సంబంధించిన బిల్లులు,వోచర్లు,వినియోగ ధ్రువపత్రాలు,ఆడిట్ నివేదికలు, ఆడిట్ అభ్యంతరాలు,వాటిపై తీసుకున్న చర్యలకు సంబంధించిన ఇప్పటికే ఉన్న అధికారిక రికార్డులు, ఫైళ్లు, నివేదికలను మాత్రమే కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యంగా గత ఐదేళ్లకు సంబంధించి ఆడిట్ జరిగిందా!.. లేదా?జరిగి ఉంటే నివేదికలు ఎందుకు అందించడం లేదు,జరగకపోతే అందుకు గల కారణాలు ఏమిటో?..ఆడిట్ ప్రక్రియలో ఆలస్యానికి సంబంధించిన అధికారిక రికార్డులు ఏవి? అనే విషయాలను సంబంధిత అధికారులు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.అలాగే, ఇప్పటివరకు సమర్పించిన 18 ఆర్టిఐ దరఖాస్తులు ప్రస్తుతం ఏయే అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి, ప్రతి అధికారి పేరు, హోదా,వారి వద్ద ఉన్న దరఖాస్తుల సంఖ్య,దరఖాస్తులు అందిన తేదీలు,ఇతర అధికారులకు బదిలీ చేసిన వివరాలు, ప్రస్తుత స్థితి,సమాచారం అందించకపోవడానికి గల కారణాలకు సంబంధించిన ఫైల్ నోట్ ,ఉత్తర్వులు, ఉత్తర ప్రత్యుత్తరాల ప్రతులను కూడా అందించాలని రాష్ట్రస్థాయి కార్యాలయానికి తెలియజేసినట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి కార్యాలయం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం, పంచాయతీరాజ్ శాఖ, మహిళా కమిషన్ తదితర కార్యాలయాల నుంచి ఈ వ్యవహారంపై ఏవైనా అధికారిక మెమోలు లేదా ఆదేశాలు జారీ అయి ఉంటే, వాటి ప్రతులు, అమలు స్థితి వివరాలు కూడా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.ప్రభుత్వ నిధులు ప్రజాధనం కాబట్టి వాటి వినియోగంపై పారదర్శకత ఉండాలని,ప్రజా సమాచార అధికారులు దరఖాస్తులపై చట్టప్రకారం స్పందించి అందుబాటులో ఉన్న సమాచారాన్ని పూర్తిగా అందించాలని కాటా కుమారస్వామి కోరారు.దరఖాస్తులు ఏ అధికారి వద్ద పెండింగ్‌లో ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని, ఆడిట్ నివేదికలు మరియు నిధుల వినియోగానికి సంబంధించిన అధికారిక రికార్డులను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి



**వాస్తవం : సిరిసిల్ల**

తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న 175వ జయంతి వేడుకలను సిరిసిల్లలోని బీసీ స్టడీ సర్కిల్ లో గురువారం ఘనంగా నిర్వహించారు.నిజాం నిరంకుశ పాలనలో భూస్వాముల, పెత్తనం దారుల నిరంకుశత్వానికి, అరాచకాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి పేదల పాలిట దేవుడుగా సాయన్న నిరుపేదల పెళ్లిళ్ళు చేసి, అన్నదానాలు చేసిన గొప్ప పోరాట యోధుడు అంటు జయతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జె వెంకటస్వామి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందోల్ బీఆర్ఎస్ అలైబలై వాయిదా

### మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**వాస్తవం : అందోలు**



ఆందోల్ నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బీఆర్ఎస్ అలైబలై కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లా డుతూ ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంగా నిర్వహించే కార్యక్రమం అనుమతిలో జాప్యం జరుగుతున్నందున త్వరలోనే ఎక్కడ నిర్వహించేది ప్రకటి స్తామని ఆయన తెలిపారు. పోలీసులు సదరు స్థలంలో అనుమతి ఇవ్వకపోవడం వల్ల శుక్రవారం జర గాల్సిన అలైబలై వాయిదా పడింది అన్నారు. ఎవరు అడ్డు వచ్చినా కచ్చితంగా అలైబలై నిర్వ హించి తీరుతామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి ,నారాయణ లు పాల్గొన్నారు.

# వైనాలను పరామర్శించిన శీను బాబు



**వాస్తవం : రామగిరి:**

కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజును,వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు గురువారం పరామర్శించారు. బుధవారం రోజున వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య మృతిచెందగా సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.సాంబయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ మూసుకుల సహేందర్ రెడ్డి గాండ్ల మోహన్,రాజు రెబల్,గడప కృష్ణమూర్తి,మల్యాల తిరుపతి,తీగల రాజయ్య గౌడ్,కటకం రవీందర్,కటకం నారాయణ,సయ్యద్ ఇక్బాల్,లల్లు,తదితరులు పాల్గొన్నారు.మరొక కార్యక్రమంలో అలాగే పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి,ఏసిపి మదత రమేష్,సీఐ నక్క ప్రసాద్,ఎస్సై కొట్టే ప్రసాద్ తదితరు లు సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వైనాల రాజుకు, వైనాల వినోద్‌కు సానుభూతి వ్యక్తం చేశారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# కొనాయిపల్లి దళితులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి




## కేవీపీఎస్ డిమాండ్

**వాస్తవం : మనోహరాబాద్:**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా దళితులపై దాడికి పాల్పడిన గ్రామ సర్పంచ్ మన్నె కళ్యాణ్‌తో పాటు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, డీఆర్వో,ఎస్పీ,డీపీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ దళితులపై దాడి జరిగి నాలుగు రోజులు గడిచినా నిందితులను అరెస్ట్ చేయకపోవడం విచారకరమన్నారు.దాడికి పాల్పడిన సర్పంచ్‌ను పదవి నుంచి తొలగించాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకో వాలని కోరారు.నిందితులకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపిస్తూ మనోహరాబాద్ ఎస్ఐను సస్పెండ్ చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.48 గంటల్లో నిందితులను అరెస్ట్ చేయకపోతే డీజీపీ కార్యా లయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కేసును స్వయంగా పర్యవేక్షించి విచారణ జరిపిస్తామని ఎస్పీ హామీ ఇవ్వగా, కొనాయిపల్లి ఘటనపై ఆర్డీఓతో విచారణ జరిపిస్తామని డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్,డీబీఎఫ్, సీఐటీయూ,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు,దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నీరు లేనిదే జీవనం లేదు. వర్షాలు సకాలంలో కురవకపోతే చెరువులు, బావులు, బోర్లు ఎండిపోయి ప్రజల దాహార్తి తీర్చడం కూడా కష్టమవుతుంది. ఎల్‌నినో ప్రభావంతో వర్ష పాతం తగ్గే పరిస్థితులు ఏర్పడితే జలవ నరు లపై మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. ఇలాంటి తరుణంలో భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేస్తే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంది.ఇళ్ల అవసరాలకు, తాగునీటికి, రోజు వారీ పనులకు నీరు దొరకడమే కష్టమవు తున్న ప్రాంతాల్లో కొందరు ప్రైవేట్ ట్యాంకర్ల నిర్వాహకులు భారీ మొత్తంలో నీటిని సేకరించి విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నా యి. అనుమతులు లేకుండా బోర్ల నుంచి నీటి ని తోడుతున్నారా? భూగర్భ జలాల వినియో గానికి సంబంధించిన నిబంధనలు పాటిస్తున్నారా? నీటి వనరులపై అధికారులు పర్యవే క్షణ చేస్తున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

పబ్లిక్ వాయిస్ వాస్తవం

## భూగర్భ జలాలను

# తోడేస్తున్న ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లు

●ప్రజలకు నీటి కష్టాలు..

●అక్రమ వ్యాపారులకు కాసుల పంట!

●నీటి వృథాపై జరిమానాలు వేసే అధికారులు.. అక్రమ నీటి వ్యాపారాలపై ఎందుకు మౌనం వహిస్తున్నారు?

●హైదరాబాద్‌లో భూగర్భ జలాల దోపిడీపై కఠిన చర్యలు ఎప్పుడు?



ముత్యపాగ శ్రీశైలం
వాస్తవం ఆర్ సీ : కుత్బుల్లాపూర్

**నీటి కొరత పెరిగినప్పుడు ట్యాంకర్లకు డిమాం డ్ పెరుగుతుంది. అలాంటి పరిస్థితిని కొం దరు లాభాల అవకాశంగా మలుచుకుంటే, దాని భారం చివరకు సామాన్య ప్రజలపైనే పడుతుంది. నీటి ధరలు పెరగడం, బోర్లలో నీటిమట్టాలు తగ్గడం, స్థానిక ప్రజలకు నీటి లభ్యత దెబ్బతినడం వంటి సమస్యలు ఎదు రయ్యే ప్రమాదం ఉంది. అయితే, అన్ని ప్రైవే ట్ వాటర్ ట్యాంకర్లు అక్రమంగా పనిచేస్తు న్నాయని చెప్పలేం. అనుమతులతో, నిబం ధనల ప్రకారం నీటిని సరఫరా చేసే నిర్వా హకులకు ఇబ్బంది కలగకుండా, అక్రమంగా నీటిని తోడుతున్న వారిని గుర్తించడం ముఖ్యం.**

ఒకవైపు వర్షాలు లేక, ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. మరో వైపు ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చుకో వడమే సవాలుగా మారుతున్న పరిస్థితుల్లో కొందరు ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల నిర్వాహ కులు మాత్రం నీటిని వ్యాపార వస్తువుగా మార్చుకుని సొమ్ము చేసుకుంటున్నారనే ఆరో పణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రకృ తి ప్రతికూల పరిస్థితులతో సామాన్యులు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, మరికొందరు మాత్రం నీటిని తోడేసి విక్రయిస్తూ లాభాల వేట సాగించడం ఎంతవరకు సమంజసం?

**నీరు ప్రకృతి ప్రసాదం.. ఎవరి సొంత ఆస్తి కాదు!**

నీరు లేనిదే జీవనం లేదు. వర్షాలు సకాలం లో కురవకపోతే చెరువులు, బావులు, బోర్లు ఎండిపోయి ప్రజల దాహార్తి తీర్చడం కూడా కష్టమవుతుంది. ఎల్‌నినో ప్రభావంతో వర్ష పాతం తగ్గే పరిస్థితులు ఏర్పడితే జలవ నరు లపై మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. ఇలాంటి తరుణంలో భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేస్తే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంది.ఇళ్ల అవసరాలకు, తాగునీటికి, రోజు వారీ పనులకు నీరు దొరకడమే కష్టమవు తున్న ప్రాంతాల్లో కొందరు ప్రైవేట్ ట్యాంకర్ల నిర్వాహకులు భారీ మొత్తంలో నీటిని సేకరిం చి విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నా యి. అనుమతులు లేకుండా బోర్ల నుంచి నీటి ని తోడుతున్నారా? భూగర్భ జలాల వినియో గానికి సంబంధించిన నిబంధనలు పాటిస్తు న్నారా? నీటి వనరులపై అధికారులు పర్యవే క్షణ చేస్తున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

**నీటి వృథాపై ఫైన్లు..
అక్రమ నీటి వ్యాపారాలపై చర్యలేవీ?**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అం డ్ సీవరేజ్ బోర్డు (ఎచ్ ఏం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు చేప డుతూ, నిబంధనల ఉల్లంఘనలకు జరిమానా లు విధించే సందర్భాలు ఉన్నాయి. తాగు నీటిని వృథా చేసిన సామాన్యులపై చర్యలు




తీసుకోవడంలో అధికారులు చూపుతున్న శ్రద్ధ, భూగర్భ జలాలను అధికంగా తోడుతూ వ్యాపారం చేస్తున్న వారిపై కూడా కనిపిం చాల్సిన అవసరం లేదా?(ఎచ్ ఏం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) సరఫరా చేసే నీటిని వృథా చేయడం ఒక సమస్య అయితే, భూగర్భ జలాలను నిబంధనలకు విరుద్ధంగా వెలికితీసి విక్రయించడం మరో తీవ్రమైన సమస్య. ఈ రెండింటినీ ఒకే విధంగా చూ డలేం. అయితే, తమ పరిధిలోని అక్రమాలను గుర్తించి సం బంధిత శాఖలతో సమన్వయం చేసుకుం టూ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికా రు లపై లేదా? నీటి వృథాపై జరిమా నాలు విధించే వ్యవస్థ, నీటి వనరుల పరి రక్షణ విషయంలోనూ అంతే బాధ్యతగా వ్యవహా రించాల్సిన అవసరం లేదా?

**ప్రజల దాహం కొందరికి వ్యాపార అవకాశమా?**

నీటి కొరత పెరిగినప్పుడు ట్యాంకర్లకు డిమాం డ్ పెరుగుతుంది. అలాంటి పరిస్థితిని కొం దరు లాభాల అవకాశంగా మలుచుకుంటే, దాని భారం చివరకు సామాన్య ప్రజలపైనే పడుతుంది. నీటి ధరలు పెరగడం, బోర్లలో నీటిమట్టాలు తగ్గడం, స్థానిక ప్రజలకు నీటి లభ్యత దెబ్బతినడం వంటి సమస్యలు ఎదు రయ్యే ప్రమాదం ఉంది. అయితే, అన్ని ప్రైవే ట్ వాటర్ ట్యాంకర్లు అక్రమంగా పనిచేస్తు న్నాయని చెప్పలేం. అనుమతులతో, నిబం ధనల ప్రకారం నీటిని సరఫరా చేసే నిర్వా హకులకు ఇబ్బంది కలగకుండా, అక్రమంగా నీటిని తోడుతున్న వారిని గుర్తించడం ముఖ్యం.

**ప్రభుత్వానికి ప్రజల ప్రశ్నలు ఇవే!**

– ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లకు నీటిని అందిస్తున్న బోర్లు, ఇతర వనరులకు అవసరమైన అనుమతులు ఉన్నాయా?

– భూగర్భ జలాలను అధికంగా తోడుతున్న ప్రాంతాల్లో సంబంధిత అధికారులు తనిఖీలు చేస్తున్నారా?

– అనుమతులు లేకుండా నీటిని సేకరించి విక్రయిస్తున్నట్లు తేలితే చర్యలు తీసుకునే వ్యవస్థ ఎక్కడుంది?

– నీటి వృథాపై జరిమానాలు విధించే అధికారులు, భవిష్యత్తు తరాల నీటి భద్రతను దెబ్బతీసే అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

– నీటి కొరత తీవ్రమయ్యే వరకు వేచి చూస్తారా? లేక ఇప్పుడే భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు చేపడతారా?

**నీటిని కాపాడటం అంటే భవిష్యత్తును కాపాడటమే!**

ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టి, భూగర్భ జలాల వినియోగంపై నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిని గుర్తించాలి. అనుమ తులు, నీటి సేకరణ విధానం, వాణిజ్య వినియో గానికి సంబంధించిన నిబంధనలను పరిశీ లించి, అక్రమాలు నిర్ధారణైతే చట్టప్ర కారం చర్యలు తీసుకోవాలి. అదే సమయం లో వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుం తలు, భూగర్భ జలాల పునర్భరణపై ప్రజల్లో అవగాహన పెంచాలి.ప్రశ్న ఒక్కటే.. నీటిని వృథా చేసిన సామాన్యుడికి జరిమానా ఉంటే, ప్రజల భవిష్యత్తుకు ముప్పు కలిగించే అక్రమ నీటి దోపిడీపై చర్యలు ఎప్పుడు? నీరు కొందరి లాభాల కోసం మాత్రమే కాదు.. సమాజం మొత్తం బతకడానికి అవసరమైన సహజ వన రు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని భూగ ర్భ జలాల పరి రక్షణకు కఠిన చర్యలు చేపట్టక పోతే, నేడు ట్యాంకర్లలో విక్రయిస్తున్న నీటి కోసం రేపు ప్రజలు మరింత విలువైన మూల్యం చెల్లించాల్సి రావచ్చు.





# ఘనంగా పండుగ సాయన్న జయంతి

**వాస్తవం : ఎల్కతుర్తి**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నిరుపేదల పక్షపాతి పండుగ సాయన్న జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పండుగ సాయన్న కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిలిచిన నికార్సైన ప్రజా యోధుడని కొనియాడారు. నాడు నిజాం రాజ్యంలో దొరలు, దేశ్‌ముఖ్‌లు పేద ప్రజల నుండి దోచుకున్న సంపదను, ధాన్యాన్ని సాయన్న తన సాయుధ దళంతో కొల్లగొట్టి, ఆకలితో అలమటించే నిరుపేదలకు పంపిణీ చేశారని గుర్తుచేశారు. అలాగే నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు స్వయంగా తాళిబొట్లు చేయించి పెళ్లిళ్లు జరిపించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. చిన్న వయసులోనే నిరంకుశ శక్తుల కుట్రల వల్ల ఆయన ప్రాణాలు కోల్పోయినప్పటికీ, తెలంగాణ జానపదాల్లో, ప్రజల గుండెల్లో ఆయన చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. 12 మెట్ల కిన్నెర వాయిద్యంపై సాయన్న వీరగాథలను నేటికీ గానం చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని, ప్రజా ప్రభుత్వం ఆయన త్యాగాలను గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, మండల యువజన నాయకులు అంబాల శ్రీకాంత్ (బక్కి), గోలి రాజేశ్వరరావు, జోగి రెడ్డి, బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్, శనిగరం వెంకటేష్, మాచర్ల శంకర్ తదితర కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేత

**వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి**

ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబానికి అండగా నిలిచి స్నేహబంధానికి నిజమైన నిర్వచనాన్ని చాటారు సాటి సహచర మిత్రులు. గోదావరిఖని పవర్ హౌస్ కాలనీకి చెందిన గాజుల పవన్ కుమార్ సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఎస్ఆర్‌పీ–3 ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో టెక్నీషియన్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన మరణవార్తతో చలించిపోయిన 2012 బ్యాచ్‌కు చెందిన ఫిట్టర్లు, సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న టెక్నీషియన్లు తమ మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. ఈ క్రమంలో తమ వంతు సహకారంగా రూ.3 లక్షలు సేకరించారు. ఆ మొత్తాన్ని మృతుని పిల్లల పేరుపై పోస్టాఫీసులో జమ చేసి, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను గురువారం



పవన్ కుమార్ దశదినకర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో మిత్రుని కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకొచ్చిన సహచరుల ఔదార్యంపై పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు. మిత్రుడు దూరమైనా, ఆయన కుటుంబానికి అండగా నిలవడం ద్వారా మానవత్వం, స్నేహం, ఆప్యాయతలకు వారు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

## దుండిగల్ చెరువులో గుర్తుతెలియని మృతదేహం

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ**



దుండిగల్ చెరువు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 20వ తేదీన ఉదయం 9:30 గంటల సమయంలో డయల్ 112కు అందిన సమాచారం మేరకు, దుండిగల్ చెరువు వద్దకు పెట్రోల్ మొబైల్–1 సిబ్బంది చేరుకున్నారు. చెరువులో పూలు వేయడానికి వెళ్లిన ఓ వ్యక్తి అక్కడ మగ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న కానిస్టేబుల్ మహేష్, ఏఆర్ కానిస్టేబుల్ నాగరాజు పరిశీలించగా, సుమారు 40 నుంచి 45 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. మృతుడు ఆకుపచ్చ రంగు చొక్కా, అండర్‌వేర్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతుడి వివరాల కోసం పరిసర ప్రాంతాల్లో విచారించినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఈ ఘటనపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి గుర్తింపు, మరణానికి గల కారణాలు తెలుసుకునేందుకు దుండిగల్ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఇన్వెస్టిగేషన్ అధికారి మోహన్ హెడ్ కానిస్టేబుల్ సంప్రదించగలరు 8712567887 అని పత్రిక ప్రకటనలో తెలియచేశారు.

## దత్తన్న అలాయి బలాయిలో బీజేపీ నాయకులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ (దత్తన్న) హైదరాబాదులో నిర్వహించిన విలక్షణమైన సాంస్కృతిక వేదిక అలాయ్ బలాయ్ కార్యక్రమానికి రాజేంద్రనగర్ బిజెపి నాయకులు హాజరయ్యారు. బిజెపి గోల్కొండ, గోషామహల్ జిల్లా ఇంచార్జ్ వై. శ్రీధర్ స్థానిక నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై. శ్రీధర్ మాట్లాడుతూ...బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో అలాయి బలాయి ఫౌండేషన్ చైర్ పర్సన్ విజయలక్ష్మి నేతృత్వంలో గత 27 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ వేడుకలు సోదర భావానికి ప్రతీక అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులను, కుల సంఘాలను, సామాజికంగా మతాలకు అతీతంగా అందరినీ ఒకే వేదిక పైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

### గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో

## విద్యుత్ స్తంభాలు ధ్వంసం



**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలంలోని వెలగల్పహాడ్‌లో గత నాలుగు రోజుల క్రితం ఆదివారం రాత్రి 11 కెవి,6 విద్యుత్ స్తంభాలు గుర్తుతెలియని వ్యక్తుల చేతులలో ధ్వంసం అయ్యాయి. ఎన్పీడీసీఎల్ అధికారులు,రైతులు తెలిపిన వివరాల ప్రకారం ధ్వంసం అయినా విద్యుత్ స్తంభాలను సోమవారం స్థానిక రైతులు గమనించి ఎన్పీడీసీఎల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్పీడీసీఎల్ అధికారులు అలాగే రైతులు, రామగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రామగిరి ఎస్సై తాడవేనా శ్రీనివాస్ ఫిర్యాదు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. విద్యుత్ స్తంభాల ధ్వంసం వెనక రాత్రి వచ్చే వేటగాళ్ల పనా లేక మరెవరి కుట్రైన ఉందా తెలియాల్సి ఉంది. అలాగే సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించి విద్యుత్తును పునరుద్ధరించాలని రైతుల కోరారు.

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నినాల జయసూర్య గురువారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ మండపంలో ఆలయ డి ఈ ఓ ప్రతాప నవీన్ కుమార్ శేషవస్త్రం కప్పి సత్కరించగా, పిఆర్ ఓ పెరిక శ్రీనివాస్ స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి గడ్డం మేఘన, వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్, ఆలయ ఏఈఓ జయ కుమారి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**వాస్తవం : సిరిసిల్ల**

ఆశా వర్కర్ల ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26 న నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపునిచ్చారు. రావలసిన లెప్రసీ , పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే అందించాలని,ఆశా వర్కర్లకు రావలసిన లెప్రసీ , పల్స్ పోలియో పెండింగ్ బిల్లులను వెంటనే అందించాలని, అదేవిధంగా ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పలు డిమాండ్లతో ఈ నెల 26 న తలపెట్టిన ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పీహెచ్ సిల్లో పనిచేస్తున్న ఆశా వర్కర్లు పాల్గొనడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ గురువారం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి ఆఫీసులో లెటర్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో భారతి, జయశీల, కస్తూరి భూలక్ష్మి, ఉమ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో

# రావణ దహనం హేయమైన చర్య

### తెలంగాణ అంబేద్కర్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్ తీవ్ర ఆగ్రహం

**వాస్తవం : ఎల్కతుర్తి**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో రావణ బ్రహ్మ విగ్రహాన్ని దహనం చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు ఘనంగా పాలాభిషేకం చేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల సదానందం, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య, జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్ హాజరై నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో రావణబ్రహ్మను కాల్చివేయడం అత్యంత హేయమైన చర్య అని వారు తీవ్రంగా ఖండించారు.భారత రా జ్యాంగ ఫలాలు అనుభవిస్తూనే అగౌర పరుస్తున్నారు, వాస్తవి కంగా రావణుడు చాలా గొప్పవాడని, ఆయన శ్రీలంక అధి పతి, పరాక్రమశాలి, గొప్ప శివభక్తుడు మరియు మహా మేధా వి అని కొనియాడారు. అలాంటి మేధావిని కాల్చడం సిగ్గుచేటన్నారు. ఈ దహన కార్యక్రమానికి ముందువరుసలో నిలిచిన ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. బాబాసాహెబ్ కల్పించిన రాజ్యాంగ ఫలాలు, రిజర్వేషన్లు అనుభవిస్తూ, ప్రజాప్రతినిధులుగా పదవులు పొంది, కనీస కృతజ్ఞత లేకుండా అంబేద్కర్ ప్రాంగణాన్ని అగౌరవపరచడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.



ఈ నిరసన కార్యక్రమంలో కట్కూరి రాజేందర్, సాతూరి ప్రసాద్, బుద్దిస్ట్ కామెర లక్ష్మణ్, మండల అధ్యక్షులు బొంకూరి రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజుల చందర్, జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల సుమన్, అంబాలా ఆర్య రాజు పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబాల ఆనంద్, బొల్లారం శ్రీనివాస్, ఆరేపల్లి రాజయ్య, చిలుముల ప్రమోద్, మహిళా నాయకురాలు సాతూరి కోమల, బహుజన నాయకులు, అంబేద్కర్ వాదులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనను విజయవంతం చేశారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలను కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధం

### కేసులు కొట్టివేసే వరకు న్యాయపోరాటం చేస్తాం మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**వాస్తవం : హుస్నాబాద్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన పేరుతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడారు. కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదని ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని,ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం. ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం.



అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.కరీంనగర్ నుంచి హుస్నాబాద్‌కు వచ్చి ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారు ప్రజలకు వారధిగా ఉండాలి తప్ప, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించకూడదని వొడితల సతీష్ కుమార్ హితవు పలికారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాల్సిన నాయకులు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించడం తగదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో అంతిమ అధికారం ప్రజలదేనని, అధికార పార్టీ నాయకుల అహంకారానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరిధిలో అన్ని విధాలా పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు.

### కొలన్ సుభాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి, హైదరగూడ డివిజన్ అధ్యక్షుడు నరేందర్ (చిన్న)ను దసరా పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోయిల జీవన్ దాస్, జాలిగం చిత్తారీ, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్, పార్టీ ఉద్యమ సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**వాస్తవం: సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించే స్వామి బ్రహ్మోత్స వాలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును గురువారం కలిసి నిర్వాహకులు ఆహ్వానించారు. సోమవారం నిర్వహించే రథోత్సవ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఈవో మారుతీ రావు పాల్గొనాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, పార్టీ సీనియర్ నాయకులు అడిచెర్ల సాయి కృష్ణ, చెట్టిపెల్లి హరీష్,బండ్ల గౌతమ్, సాయి ప్రకాష్ పాల్గొన్నారు.

### భజన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి



**వాస్తవం : జూబ్లీహిల్స్**

సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు బంగారు శృతి నివాసంలో గురువారం నిర్వహించిన సాయి నామ సంకీర్తన, భజన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కీర్తిరెడ్డి తోపాటు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, పార్టీ ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భజన మండలి భక్తులు ఆలపించిన సాయిబాబా గీతాలు, సంకీర్తలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# విద్యుత్ కొరత రాకుండా పటిష్ట చర్యలు

**రోజువారీ విద్యుత్ ఉత్పత్తిని 140 మిలియన్ యూనిట్లకు పెంచాలి**
**కోల్ ఇండియా నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా**
**విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు**



**హైదరాబాద్, అక్టోబర్ 22:** ఎల్‌నినో ప్రభావంతో జల విద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశం, రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో విద్యుత్ కొరత తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రానున్న రబీ, వేసవి సీజన్లలో వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాలను సమర్థంగా తీర్చేందుకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని రోజుకు 140 మిలియన్ యూనిట్లకు పెంచేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిల అంశాలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రోజువారీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సగటున 91 మిలియన్ యూనిట్లకు చేరిందని, ఇటీవల ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి నమోదైందని అధికారులు వివరించారు. ఈ స్థాయి నుంచి ఉత్పత్తిని మరింత పెంచి రోజుకు 140 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కోల్ ఇండియా లిమిటెడ్ నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా అనుసంధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గం ద్వారా బొగ్గు సరఫరా నవంబర్ నుంచి ప్రారంభం అవుతుందని వెల్లడించారు. విద్యుత్ ఉత్పత్తి పెంపులో భాగంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. “ఈ కేంద్రంలోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఐదో యూనిట్‌ను ఈ నెల 20న గ్రిడ్‌కు అనుసంధానించామని, మిగిలిన సాంకేతిక, నిర్వహణపరమైన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ఐదో యూనిట్‌ను పూర్తిస్థాయి వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువస్తున్నామని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. “టీజీజెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల రోజు వారీ సగటు ఉత్పత్తి 2024-25 సంవత్సరంలో 65.90 మిలియన్ యూనిట్లు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో సుమారు 76.46 మిలియన్ యూనిట్లు ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 21 నాటికి 90.97 మిలియన్ యూనిట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రోజుకు 14.51 మిలియన్ యూనిట్ల మేర, సుమారు 19 శాతం పెరుగుదల నమోదైంది. అక్టోబర్ 16న ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి” జరిగిందని అధికారులు తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లోని అన్ని యూనిట్లు గరిష్ఠ సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ను పెంచాలని, ఉత్పత్తిని రోజువారీ సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని భట్టి విక్రమార్క ఆదేశించారు.

**బకాయిల చెల్లింపునకు వన్ టైం సెటిల్మెంట్ అవకాశం..**

తెలంగాణ రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిల చెల్లింపుల విషయంలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానం ద్వారా బకాయిల చెల్లింపును సులభతరం చేసి, వినియోగదారులకు ప్రయోజనం కలిగించేలా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మూతపడిన పరిశ్రమల యాజమాన్యాలతో సమన్వయం చేసుకొని, విద్యుత్ బకాయిల పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, నిబంధనలపై అవగాహన కల్పించాలని పి జి ఎస్ పీడీసీఎల్,టి జి ఎన్ పి డి సి ఎల్ సీఎండీలను డిప్యూటి సిఎం ఆదేశించారు. ఈ విధానం ద్వారా అర్హత కలిగిన పరిశ్రమలకు బకాయిల చెల్లింపుల్లో కొంతమేర వెసులుబాటు లభించడంతో పాటు, విద్యుత్ పంపిణీ సంస్థలకు దీర్ఘకాలిక బకాయిల వసూళ్లకు అవకాశం కలుగుతుందన్నారు. అలాగే సింగరేణి, జెన్‌కో, ట్రాన్స్‌కో తదితర సంస్థలకు వివిధ విభాగాల నుంచి రావాల్సిన బకాయిల వసూలుకు చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా దానికి అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, జెన్‌కో సీఎండీ హరీశ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఆర్పిడిసిఎల్ సీఎండీ ముషారఫ్, సింగరేణి డైరెక్టర్ గౌతం పోట్రు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు

# ప్రత్యామ్నాయ పంటలే మేలు

- నీటి లభ్యతను బట్టి పంటల సాగు
- ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలి
- రైతులకు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచన
- భూగర్భ జలమట్టం 4-5 మీటర్ల మేర తగ్గుదల
- యాసంగిలో ఆరుతడి పంటలకు ప్రాధాన్యం
- నేల ఆరోగ్య పరిరక్షణతో సాగు ఖర్చులు తగ్గించుకోవాలి



**వాస్తవం - కామారెడ్డి, అక్టోబర్ 22:**

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, నీటి లభ్యతను అంచనా వేసుకున్న తర్వాతే పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. రాబోయే యాసంగి సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ ప్రతి నీటి బొట్టునూ సంరక్షించాలని పిలుపునిచ్చారు. గురువారం సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలోని రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం రైతు నేస్తం, ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా రైతులతో మాట్లాడారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టం సుమారు నాలుగు నుంచి ఐదు మీటర్ల మేర తగ్గిందని తెలిపారు. సదాశివనగర్, పెద్దకొడప్గల్, మహమ్మద్‌నగర్ తదితర మండలాల్లో వర్షపాతం లోటుతో పొడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. రాబోయే ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు నీటి నిర్వహణ పరంగా అత్యంత కీలకమని, నిజాంసాగర్ ఆయకట్టుతో పాటు చిన్న చెరువులు, ఇతర నీటి వనరుల్లో నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకోవాలని సూచించారు.

**యాసంగిలో ఆరుతడి పంటల వైపు అడుగులు**

నీటి లభ్యతను బట్టి యాసంగిలో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, జొన్న, మొక్కజొన్న, శనగ, కంది, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయడంపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. భూమి స్వభావం, నేల పరిస్థితులు, అందుబాటులో ఉన్న నీటిని పరిగణనలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకోవాలన్నారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేస్తే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**వర్షపు నీటిని ఒడిసిపడితేనే భవిష్యత్తుకు భరోసా**

ప్రతి ఇంటి వద్ద, ప్రతి గ్రామంలో వర్షపు నీటిని సంరక్షించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతలు, భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీరు వృథా కాకుండా అడ్డుకోవడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు.

**నేల ఆరోగ్యంతోనే రైతుకు లాభం**

ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించడం, పంట మార్పిడి విధానాన్ని పాటించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగాన్ని తగ్గించడం వంటి శాస్త్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

**ఉద్యాన పంటలతో అదనపు ఆదాయం**

రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్‌పామ్, కూరగాయలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.



ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని, నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖల అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**బహుజనుల జీవితాలు బాగుపడాలంటే**

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయిస్తాం అని అన్నారు. ఈ అంశంపై ఇతర కులాలకు ఉన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది అని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడిని కాగానే శ్రీహరి ముదిరాజ్‌ను డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించా.. ఎమ్మెల్యే టికెట్ ఇచ్చా.. మంత్రిని చేశా అని సీఎం గుర్తు చేశారు. ముదిరాజ్‌లకు ఎంఎల్సీ టికెట్ ఇచ్చే అంశాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచిస్తున్నా అని ప్రకటించారు. ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలు చేసిన సంక్షేమానికి రెట్టింపు సంఖ్యలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని అన్నారు. ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ అమలు చేసిన మంచి పథకాలు అమలు చేస్తూనే... రెట్టింపు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని అన్నారు.

**ట్యాంక్ బండ్ పై పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం...**

గత ప్రభుత్వాలు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్నల చరిత్రను కనుమరుగు చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంక్ బండ్ పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ఆవిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు. పండుగ సాయన్న, గద్దర్, అందెశ్రీ వంటి వారు జీవితమంతా సమాజం కోసమే జీవించారు అని అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, బండ ప్రకాష్, హనుమంతరావు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**వాస్తవం: మాడుగులపల్లి:** మండల కేంద్రంలో చెరువుపల్లి రోడ్డులో స్కూటీ ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామానికి చెందిన మద్దెల అంజలి తన కూతురితో స్కూటీపై మాడుగులపల్లికి వెళుతుండగా ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొని కిందపడిపోవడంతో ఆమెపై నుంచి ట్రాక్టర్ వెళ్లడంతో తీవ్ర గాయాల పాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు ఆమెను వైద్య నిమిత్తం టోల్ ప్లాజా అంబులెన్స్ సహకారంతో నలగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ మేరకు ప్రైవేట్ హాస్పిటల్‌కి తీసుకెళ్తున్న సమయంలో మార్గమధ్యలో చనిపోయినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అలాయ్, భలాయ్‌లో పాల్గొన్న బడుగు సతీష్, వారి టీం సభ్యులు



**వాస్తవం : జూబ్లీహిల్స్**

కుల మత ప్రాంతీయ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజలందరూ ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని సామాజిక ఐక్యత సందేశాన్ని చాటడమే అలయ్ భలయ్ ముఖ్య ఉద్దేశం. అటువంటి కార్యక్రమం లో భాగంగా బీజేపీ సీనియర్ నాయకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన అలాయ్/బాలాయ్ కార్యక్రమంలో పాల్గొని దత్తాత్రేయకి దసరా శుభాకాంక్షలు తెలియజేసారు జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బడుగు సతీష్‌తో పాటు పులి రామ్మోహన్ (రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ మోర్చా), బరిగెల జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

# సబితా ఇంద్రా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, స్థానిక నాయకులు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని పుష్పగుచ్ఛం అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ సుఖ సంతోషాలు, ఆయురా రోగ్యాలు ప్రజలకు కలగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ మహిళా నాయకురాలు లక్ష్మీరాజ్, ప్రసన్న,పద్మ, పుష్ప, భావన, శంకరమ్మ, లత పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110